
దొంగతనాల నియంత్రణకు గస్తీ ముమ్మరం

కొండాపురం : దొంగతనాలు అరికట్టేందుకు గస్తీ ముమ్మరం చేయాలని పోలీస్ సిబ్బందికి జిల్లా ఎస్పీ సిద్ధార్థ కౌశల్ ఆదేశించారు. జమ్మలమడుగు సబ్ డివిజన్ పరిధిలోని కొండాపురం సర్కిల్ కార్యాలయాన్ని, కొండాపురం, తాళ్లప్రొద్దుటూరు పోలీస్‌స్టేషన్లను ఆయన ఆదివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ స్టేషన్ల పరిసరాలు ఆహ్లాదకరంగా ఉండేలా చర్యలు చేపట్టాలన్నారు. దిశ రిసెప్షన్ సెంటర్‌ను పరిశీలించి పలు సూచనలు చేశారు. రోడ్డు ప్రమాదాల నియంత్రణకు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జమ్మలమడుగు డీఎస్పీ నాగరాజు, కొండాపురం సీఐ వేణుగోపాల్, ఎస్ఐ యోగేంద్ర, తాళ్లప్రొద్దుటూరు ఎస్ఐ ఆర్. మోహన్, సిబ్బంది పాల్గొన్నారు.

జయ.. జయహే మహిషాసురమర్దిని

దేవి నవరాత్రుల్లో భాగంగా ఆదివారం రాత్రి పలు ఆలయాల్లో భక్తులకు అమ్మవారు మహిషాసురమర్దినిగా, కాళింగమర్దినిగా దర్శనమిచ్చారు. భక్తులు పెద్ద సంఖ్యలో ఆలయాలకు చేరుకుని అమ్మవారిని దర్శించుకుని తమను కాపాడమని శరణువేడారు.

– సాక్షి నెట్‌వర్క్


బి.మఠం: అమ్మవారిశాలలో మహిషాసురమర్దిని అలంకారం


ప్రొద్దుటూరు కల్చరల్ : శివాలయంలో మహిషాసురమర్ధిని



ప్రొద్దుటూరు కల్చరల్ : చెన్నకేశవస్వామి ఆలయంలో కాళింగమర్ధిని


ప్రొద్దుటూరు కల్చరల్ : రతనాల వెంకటేశ్వర స్వామి ఆలయంలో మహిషాసురమర్ధిని


పోరుమామిళ్ల : మహిషాసుర మర్ధనీదేవి అలంకారంలో అమ్మవారు


కలసపాడు : మహిషాసురమర్ధినిదేవి అలంకారంలో అమ్మవారు


ప్రొద్దుటూరు కల్చరల్ : సత్యనారాయణ స్వామి ఆలయంలో మహిషాసురమర్ధిని


బద్వేలు : మహిషాసురమర్ధినీదేవి అలంకరణలో అమ్మవారు


మైదుకూరు అమ్మవారిశాలలో శ్రీమహిషాసురమర్ధిని అలంకారం

దసరా రోజు ట్రాఫిక్ ఆంక్షలు

ప్రొద్దుటూరు క్రైం : శమీ దర్శనం సందర్భంగా సోమవారం ప్రొద్దుటూరులో ట్రాఫిక్ ఆంక్షలు విధించినట్లు ఏఎస్పీ ప్రేరణాకుమార్ తెలిపారు. ఆదివారం ఏఎస్పీ మాట్లాడుతూ అమ్మవారిశాల నుంచి దర్గాబజార్, లైట్‌పాళెం, శివాలయం, రాజీవ్ సర్కిల్, త్రీ టౌన్ పోలీస్‌స్టేషన్ మీదుగా కొర్రపాడు రోడ్డులోని పెద్దమ్మ చెట్టు వరకు భక్తుల రద్దీ ఉండటం వల్ల ట్రాఫిక్ ఆంక్షలు విధించినట్లు చెప్పారు. పట్టణంలోకి వచ్చే వారు ఇరువైపులా రింగురోడ్డు మీదుగా రాకపోకలు సాగించాలన్నారు. బైక్‌లు, కార్లను హోమస్‌పేటలో సెంట్రల్ పార్క్ చేయరాదని సూచించారు.

దేవాంగ కల్యాణ మండపం అధ్యక్షుడుగా సుబ్రమణ్యం

ప్రొద్దుటూరు కల్చరల్ : స్థానిక దేవాంగ కల్యాణ మండపంలో ఆదివారం నూతన కళ్యాణ మండప అధ్యక్ష పదవికి ఎన్నిక జరిగింది. ఈ ఎన్నికల్లో అధ్యక్ష పదవికి ఆర్.చంద్రశేఖర సుబ్రమణ్యం, పోసా వెంకట లక్షుమయ్యలు పోటీపడ్డారు. మొత్తం 268 ఓట్లు పోలవ్వగా అందులో ఆర్.చంద్రశేఖర సుబ్రమణ్యంకు 156 ఓట్లు , పోసా వెంకట లక్షుమయ్యకు 111 రాగా, ఒక ఓటు ఇన్ వ్యాలిడ్ అయింది. దీంతో సుబ్రమణ్యం 45 ఓట్లతో గెలుపొందారు. ఈ ఎన్నికలకు కో ఆపరేటివ్ సబ్ రిజిస్టార్ ప్రభాకర రావు ఎన్నికల అధికారిగా వ్యవహరించారు. కాగా గతంలోనే అధ్యక్ష పదవి మినహా మిగతా కమిటీ అంతా ఏకగ్రీవంగా ఎన్నికయింది.

పేకాటరాయుళ్ల అరెస్ట్

ప్రొద్దుటూరు క్రైం : డీసీఎస్సార్ కాలనీలో పేకాట ఆడుతున్న 12 మందిని టూ టౌన్ పోలీసులు అరెస్ట్ చేశారు. పోలీసులు తెలిపిన మేరకు.. ఈ ప్రాంతంలో పేకాట ఆడుతున్నారని సమాచారం రావడంతో ఆదివారం టూటౌన్ సీఐ ఇబ్రహీం సిబ్బందితో కలిసి దాడులు నిర్వహించారు. పేకాట ఆడుతున్న 12 మందిని అరెస్ట్ చేసి రూ.49,500 నగదును స్వాధీనం చేసుకున్నారు. కేసు నమోదు చేశారు.

మహిళ ఆత్మహత్య

కడప అర్బన్ : కడప రిమ్స్ పీఎస్ పరిధిలో శివానందపురంలో తాసిమా (33) అనే మహిళ, తనతో సహజీవనం చేస్తున్న వెంకటరమణతో మనస్పర్థలు ఏర్పడటంతో శనివారం రాత్రి ఇంటిలో ఎవరూలేని సమయంలో ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. చింతకొమ్మదిన్నెకు చెందిన తాసిమాకు వివాహమై భర్త, ఇద్దరు పిల్లలు ఉన్నారు. ఈ క్రమంలోనే వెంకటరమణతో నాలుగేళ్ల క్రితం పరిచయం ఏర్పడింది. ఈ పరిచయం కాస్త సహజీవనానికి దారి తీసింది.

బస్సు యాత్రను జయప్రదం చేయాలి

- జిల్లాలో మొదటి సభ ప్రొద్దుటూరులోనే
- కార్యకర్తల సమావేశంలో ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి


మాట్లాడుతున్న ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి

ప్రొద్దుటూరు : వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో చేపట్టనున్న సామాజిక సాధికార బస్సు యాత్ర ఈనెల 28న సాయంత్రం ప్రొద్దుటూరులో నిర్వహించనున్నట్లు ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి తెలిపారు. బస్సు యాత్రకు సంబంధించిన ఏర్పాట్లపై ఆదివారం స్థానిక శేగిరెడ్డి కాటిరెడ్డి కల్యాణ మండపంలో పార్టీ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వైఎస్సార్ జిల్లాకు సంబంధించి మొదటి సభను ప్రొద్దుటూరులోనే నిర్వహించాలని సీఎం వైఎస్ జగన్ చెప్పినట్లు మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి తెలిపారన్నారు. ఈనెల 28వ తేదీ ఉదయం పార్టీ నేతలు స్థానిక వైవీఆర్ కల్యాణ మండపానికి చేరుకుంటారని తెలిపారు. సాయంత్రం రామేశ్వరం, వన్‌టౌన్ సర్కిల్, విజయకుమార్ థియేటర్, రాజీవ్ సర్కిల్ మీదుగా పుట్టపర్తి సర్కిల్‌కు ర్యాలీ ఉంటుందని వివరించారు. పేద, బడుగు, బలహీన వర్గాల సంక్షేమం కోసమే ముఖ్యమంత్రి సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారన్నారు. స్వాతంత్ర్యం ఏర్పడ్డాక ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలకు పదవులు ఇచ్చి వారి గౌరవాన్ని వైఎస్సార్‌కాంగ్రెస్‌పార్టీ నిలబెట్టిందన్నారు. అన్ని వర్గాలకు రాజ్యాధికారం కల్పించిన ఘనత మన ముఖ్యమంత్రి జగనన్నదేనన్నారు. బడుగు, బలహీన వర్గాలు ఆర్థిక సాధికారతలేక ఇబ్బందులు పడుతున్న విషయాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం అన్ని వర్గాల కోసం సంక్షేమ పథకాలను అమలు చేసిందన్నారు. వ్యవసాయ మార్కెట్ కమిటీ పదవులు మొదలు, ఆలయ పాలకమండళ్లతో సహా అన్ని చోట్ల బీసీ వర్గాలకు ప్రాధాన్యత కల్పించిందన్నారు. గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు అన్ని వర్గాలకు పదవులు కట్టబెట్టిన ప్రభుత్వం తమదేనని తెలిపారు. బస్సు యాత్రకు సినీనటుడు ఆలీ, తిరుపతి ఎంపీ డాక్టర్ గురుమూర్తి, రాజ్యసభ సభ్యుడు బీద మస్తాన్ రావు, మాజీ ఎంపీ బుట్టా రేణుక తదితరులు హాజరవుతారని ఎమ్మెల్యే పేర్కొన్నారు. సమావేశంలో మున్సిపల్ చైర్‌పర్సన్ భీమునిపల్లి లక్ష్మీదేవి, ఆప్కాబ్ చైర్‌పర్సన్ మల్లేల ఝాన్సీరాణి, పద్మశాలీ కార్పొరేషన్ చైర్‌పర్సన్ జింకా విజయలక్ష్మి, జెడ్పీ చైర్‌పర్సన్ జేష్టాది శారద, ఎంపీపీ సానబోయిన శేఖర్ యాదవ్, మున్సిపల్ వైస్ చైర్మన్లు ఆయిల్‌మిల్ ఖాజా, పాతకోట బంగారు మునిరెడ్డి, రాజుపాళెం మండల వైస్ ఎంపీపీ ఎస్ఏ నారాయణ రెడ్డి, ఏపీ రజక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పన్నీటి కాశయ్య, వైఎస్సార్‌సీపీ పట్టణాధ్యక్షురాలు కోనేటి సునంద, చేనేత విభాగం జిల్లా అధ్యక్షురాలు మద్దూరి దేవి, కౌన్సిలర్ రాగుల శాంతితోపాటు వైఎస్సార్‌సీపీ నాయకులు పోరెడ్డి నరసింహారెడ్డి, కల్లూరు నాగేంద్రారెడ్డి, కాకర్ల నాగశేషారెడ్డి, మార్తల ఓబుళరెడ్డి, గుద్దేటి రాజారాంరెడ్డి, సగర కార్పొరేషన్ డైరెక్టర్ ఉప్పర మురళి పాల్గొన్నారు.

సాక్షి క్లాసిఫైడ్స్

REAL ESTATE

బాడుగకు ఇవ్వబడును

■ కడప నగరం, రామాంజనేయపురంలోని రాజంపేట మెయిన్ రోడ్డు సమీపంలో 3200Sq. గల గోడౌన్ అన్నిరకాల సదుపాయాలతో భద్రతతో బాడుగకు ఇవ్వబడును. 8639033983, 9246940567. [C-1187711]

SERVICE

■ వ్యక్తిగత వ్యవసాయ భూములకు పర్సనల్ రైతులకు, ఉద్యోగస్తులకు, వ్యాపారస్తులకు మొదలగు వారికి ఆర్థిక సలహాలు మరియు సహాయం చేయబడును. సంప్ర: 9034053557 [T-181]

బంగారం కొనబడును

■ మీ బంగారం, వెండి, డైమండ్స్ బ్యాంక్స్ / ఫైనాన్స్‌లో తాకట్టులో ఉన్నవి మా డబ్బుతో విడిపించి కొనబడును స్పాట్ క్యాష్ / షిఫ్టింగ్ (రిటైర్డ్ పోలీస్ డిపార్ట్‌మెంట్) గోల్డ్‌ట్రేడింగ్ కం. ఫోన్ : 73821 14647 [V- 5947]

CHANGE OF NAME

■ I, KASUNURU KHAJAVALLI (OLD NAME), R/O. H.NO. 6/214, MUKUNDARAGADDA, RAJAMPET (T), ANNAMAYYA (DT), A.P., HEREBY CHANGED MY NAME AS KUSUNURU KHAJAVALLI (NEW NAME), W/O KUSUNURU KHADAR BASHA.. [C-1898]

■ I, KASUNURU MUNNI (OLD NAME), R/O. H.NO. 6/214, MUKUNDARAGADDA, RAJAMPET (T), ANNAMAYYA (DT), A.P., HEREBY CHANGED MY NAME AS KUSUNURU MUNNIRA (NEW NAME), W/O KUSUNURU KHAJAVALLI. [C-1899]

■ I SYED MUKTIYAR (OLD NAME) D.NO.6/189-2, BURANDEEN STREET, KADAPA CITY, YSR DIST. PASSPORT No. K3167396. CHANGE MY NAME AS SHAIK MUKTAR (NEWNAME) S/O S.ABDUL RAHIMAN. [C-777091]

■ I SYED HAJIRA BE (OLD NAME) IN MY HUSBAND PASSPORT D.NO.6/189-2, BURANDEEN STREET, KADAPA CITY, YSR DIST. A.P CHANGE MY NAME AS SHAIK HAJIRA (NEW NAME) W/O. SHAIK MUKTAR. [C-777090]

■ I, MALLELA KADHAR BASHA (OLD NAME), R/of D.No: 24/196, Power House Road, Proddatur (To&Ma), Kadapa (Di), A.P. Changed my Name as MALLELA KHADAR BASHA (NEW NAME). [C-777089]

BUSINESS OFFER

■ ప్రముఖ కంపెనీలో పని చేయుటకు మంచి కమ్యూనికేషన్ స్కిల్స్ కలిగిన వారు Agents గా కావలెను. ఫోన్ : 7015828102 [HA-788339]

WANTED

■ శ్రీ మధులిక మొబైల్ ఏజెన్సీ నందు పనిచేయుటకు మార్కెటింగ్ & ఆఫీస్ అసిస్టెంట్ (M/F) కావలెను. ప్రొద్దుటూరు. సెల్: 9299999805. [C-1187584]

■ కడప నగరంలోని విద్యాసాగర్ హాస్పిటల్‌లో పనిచేయుటకు ఫార్మసిస్ట్ (2), కంప్యూటర్ అనుభవం గల రిసెప్షనిస్ట్ (2) కావలెను. ఆకర్షణీయమైన జీతం కలదు. సెల్: 7337003322. [C-1187709]

■ అర్జంట్ రిక్రూట్‌మెంట్: శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్, కడప. Unit Managers కావలెను. అర్హత: డిగ్రీ, వయస్సు: 25- 32 y, సాలరీ: 15000 - 25000, (TA, DA, Incentives) 7981635213. [C-777002]

■ ప్రముఖ కంపెనీలో జిల్లా/మండలాల వారిగా పనిచేయుటకు కో ఆర్డినేటర్లు కావలెను. Sal: 20,000 ఆపైన, Send Resume వాట్సాప్. ✆ 7330552222. [T-1177903]

■ మా ఆఫీసు న్యూ ఫ్రాంచేజీ ద్వారా మీ ఖాళీ సమయంలో పార్ట్ టైమ్ / ఫుల్ టైమ్ గా వర్క్ చేస్తూ 15వేలు ఆపైన సంపాదించే అవకాశం. సంప్ర॥ 9177736926. [M-1221784]

■ రామకృష్ణ గ్రూపు (AP NO-1) VJA, HYD. శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల సేవకు, ఇంటి/ వంట పని, బేబికేర్ కొరకు వర్కర్స్ కావలెను, భోజనం+వసతి+జీతం: 15-21 వేలు. ఏజెంట్లకు 5 వేలు కమీషన్ ✆ 92814 52828, 92814 52833 [B-1068147]

■ నోబుల్ హెల్త్‌కేర్ సర్వీసెస్ అనంతపురము నందు వృద్ధులు, బెడ్ రీడన్ పేషెంట్స్ పక్షవాతం పేషెంట్స్, బేబీ కేర్, కేర్ టేకర్స్ 24 గంటలు పనిచేయుటకు ఓర్పుగల ఆయాలు, నర్సులు ఆడ మరియు మగ కావలెను. వారికి ఆకర్షణీయమైన జీతం మరియు ఉచిత భోజనము వసతి సదుపాయం కలదు. వివరాలకు సంప్రదించవలసిన నెంబర్లు 9441018078, 6301341831. [A-7341]

■ బజాజ్ ఎలక్ట్రానిక్ షోరూం మదనపల్లిలో ఆఫీస్ బాయ్ & ప్యాకింగ్ హెల్పర్ A:20 to 40 & సెక్యూరిటీ గార్డ్స్ పురుషులు PF కలదు & ESI 4 Week off కలదు. 9989139239, 7396016024. [T-1200090]

గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారులు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

ఘనంగా స్త్రీల మైత్రి ఆరాధన



ఆటల పోటీల్లో పాల్గొన్న మహిళలు

మైదుకూరు : పట్టణంలోని శాంతినగర్ సీఎస్ఐ చర్చిలో ఆదివారం స్త్రీల మైత్రి ఆరాధన ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం ప్రేమ విందు, మహిళలకు ఆటల పోటీలు, పిల్లలతో సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రేస్ అమరావతి వినయ్, పీఎస్ వినయ్‌కుమార్, ఫ్లోరెన్స్, దేవకృపమ్మ, తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్ బీమా అందజేత

ప్రొద్దుటూరు : మున్సిపాలిటీ పరిధిలోని ఒకటో వార్డుకు చెందిన షబ్బీర్ హుస్సేన్ ఇటీవల ప్రమాదంలో మరణించాడు. ఈ కారణంగా షబ్బీర్ హుస్సేన్ భార్య ముంతాజ్‌కు వైఎస్సార్ బీమా పథకం ద్వారా మంజూరైన రూ.5 లక్షలను ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి ఆదివారం అందించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ రాష్ట్ర అదనపు కార్యదర్శి పోరెడ్డి నరసింహారెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ భీమునిపల్లి లక్ష్మీదేవి, వార్డు కౌన్సిలర్ పందిటి సరోజమ్మ, మాజీ కౌన్సిలర్ శౌరి సుభాష్‌రెడ్డి పాల్గొన్నారు.

దేశాభివృద్ధిని కాంక్షించే పార్టీ బీజేపీ

బద్వేలు అర్బన్ : దేశాభివృద్ధిని కాంక్షించే పార్టీ బీజేపీ అని, ఇందుకోసం ప్రతిఒక్కరూ మోదీ నాయకత్వాన్ని బలపరచాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు శశిభూషణ్‌రెడ్డి తెలిపారు. ఆదివారం స్థానిక సరస్వతి శిశుమందిరంలో నిర్వహించిన బీజేపీ నియోజకవర్గ స్థాయి సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేశాన్ని శక్తివంతమైన దేశంగా తీర్చిదిద్దేందుకు మోదీ అహర్నిశలు శ్రమిస్తున్నారన్నారు. కేంద్రంలో మోదీ అధికారంలోకి వచ్చాక దేశస్థితిగతులు ఎలా ఉన్నాయి, గత ప్రభుత్వ హయాంలో దేశ స్థితిగతులు ఎలా ఉన్నాయనే దానిపై క్షేత్రస్థాయిలో ప్రతి గడపకు వెళ్ళి వివరించాలని కోరారు. అలాగే దేశాభివృద్ధిని కాంక్షించే యువతను పార్టీ వైపుకు మళ్ళించాలని కోరారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే జయరాములు, జిల్లా ప్రధాన కార్యదర్శులు వెంకటసుబ్బారెడ్డి, ఉట్టిశ్రీనివాసులు, జీ.హరిప్రసాద్, జిల్లా ఉపాధ్యక్షులు వనం నరసింహులు, ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు ప్రభుకుమార్, యువమోర్చా జిల్లా అధ్యక్షుడు బొమ్మనవిజయ్ తదితరులు పాల్గొన్నారు.

వర్షం కోసం బోనాలు



వర్షం కురవాలని గంగమ్మకు బోనాలను తీసుకెళుతున్న మహిళలు

రాజుపాళెం : వర్షం కురవాలని మండలంలోని సోమాపురం గ్రామస్తులు ఆదివారం గ్రామ పొలిమేర వద్ద ఉన్న గంగమ్మకు బోనాలు, పూజలు చేశారు. గ్రామస్తులంతా కలిసి ఈ కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. అలాగే గ్రామంలో పెద్దమ్మ, రామాలయం, శివాలయంలోని స్వాములకు 101 బిందెలతో జలాభిషేకం చేసి దగ్గరలోని బరకలలో వెలసిన గంగమ్మకు 101 బిందెల నీటితో అభిషేకం చేశారు. 110 బోనాలను మహిళలు నెత్తిన పెట్టుకొని గంగమ్మకు పూజలు చేసి జంతుబలులు సమర్పించారు.

కళలను గౌరవించడం ప్రతిఒక్కరి బాధ్యత

బద్వేలు అర్బన్ : కళలను, కళాకారులను గౌరవించడం ప్రతిఒక్కరు బాధ్యతగా భావించాలని ఎస్సీ కార్పొరేషన్ ఈడీ డాక్టర్ హెచ్.వెంకటసుబ్బయ్య తెలిపారు. లలిత కళాభిరామ పింఛం సాంస్కృతిక సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు, ప్రముఖ శిల్పి గొల్లపల్లిజయన్న ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక ఎన్‌జీఓ హోంలో పలువురు కళాకారులు, సమాజ సేవకులను సన్మానించారు. స్వాతంత్ర్య సమర యోధులు కదంతుక్కోజీరావు కుమారుడు చంద్రకుమార్, ప్రముఖ జానపద కులుకు భజన కళాకారులు సగిలి పుల్లయ్య, ఘంటసాల లలిత కళాపరిషత్ అధ్యక్షులు ఎస్.ఎస్.దావూద్, సమాజ సేవకులు వి.వి.రమణ, శ్రీనివాసరావు, ఆర్మీ ఉద్యోగి సతీమణి ప్రసన్నలక్ష్మిలతో పాటు రాష్ట్ర స్థాయి పర్యాటక ఎక్సలెన్స్ అవార్డు గ్రహీత పంతులపవన్‌కుమార్, కొండూరు జనార్ధన్‌రాజులను సన్మానించారు.